بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 19.01.2018 (Telugu)**

**ప్రతి వస్తువు నాశనమగును, అల్లాహ్ తఆలా ఉనికి మాత్రమే సదా జీవించును. అల్లాహ్ తఆలా ప్రసాదించిన ఈ ప్రాపంచిక జీవితమును సద్వినియోగము చేసుకొనుటకు ప్రయత్నించు వారు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించు వారే అదృష్టవంతులు**

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మునిమనవడైన గౌ॥ మిర్జా ఖుర్షీద్ అహ్మద్ పరమపదించిన సందర్భమున వారి సద్గుణముల విశ్వాసభరిత ప్రస్థావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 19.01.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

సుదీర్ఘ కాలముగా జమాఅత్‌నకు సేవలందించుచున్న గౌ॥ మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు రెండు రోజుల క్రితం పరమపదించిరి. اناللہوانا الیہ راجعون- హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో వారు రెండు రకాలుగా అనగా ఆధ్యాత్మిక, రక్త బంధుత్వము కలిగియుండిరి. ఈ ప్రపంచమునకు వచ్చిన ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజు వెళ్లిపోవడమనేది అల్లాహ్ తఆలా చట్టము. పతి వస్తువు నాశనమగును, అల్లాహ్ తఆలా ఉనికి మాత్రమే సదా జీవించును. అల్లాహ్ తఆలా  ప్రసాదించిన ఈ ప్రాపంచిక జీవితమును సద్వినియోగము చేసుకొనుటకు ప్రయత్నించు వారు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించు వారే అదృష్టవంతులు. ఒక సత్పురుషునితో లేదా దైవ మిత్రునితో లేదా ప్రవక్తతో రక్తసంబంధముండుటయే తమ జీవితమును సాఫల్యం చేయక, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందువారిగా చేయక మానవుని స్వంత పనులు, కర్మలు మాత్రమే అల్లాహ్ తఆలా ప్రీతిని పొందువారిగా చేయుననే విషయము వారికి తెలుసు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నాకు స్వయముగా వారి గురించి తెలుసు. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారితో చాలా దగ్గరి వ్యక్తిగత బంధముండెను. వారిని మంచిగా గమనించే అవకాశము లభించెను. వారు ఎంతో వినయముతో తమ సమర్పణను నిర్వహించుటకు, తమ పనులను పూర్తి చేయుటకు ప్రయత్నించిరి. వంశపరమైన గర్వమును వారెన్నడు ప్రదర్శించలేదు. గత సంవత్సరం జల్స (ఇంగ్లాండ్ వార్షిక సభ) సందర్భమున ఇక్కడికి వచ్చినప్పుడు తన అంతము శుభం కావాలనే ఆవేదనను నాతో పంచుకున్నారు.

సమర్పణ స్ఫూర్తిని అర్థము చేసుకుంటూ పని చేసే వ్యక్తి వారు. వారి వయసు 85 సం॥లుండెను. వీరు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మునిమనువలు, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రథమ కుమారులైన హ్రజత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి మనువలు. హ్రజత్ మిర్జా అజీజ్ అహ్మద్ రజియల్లాహు అన్హు గారి కుమారులు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనువలైన హ్రజత్ మిర్జా అజీజ్ అహ్మద్ గారు తమ తండ్రి కంటే ముందే వారి (అనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) బైఅత్ చేసిరి.

12 డిసెంబర్ 1932 తేదీన లాహోర్‌లో వీరు జన్మించిరి. 9వ తరగతిలో చదువుచుండగా 21 ఏప్రిల్ 1945 తేదీన పన్నెండున్నర సం॥ల వయసులో తమ జీవిత సమసర్పణ పత్రమును పూరించిరి. అనంతరం ఖాదియాన్ ఉన్నత పాఠశాల నుండి 10వ తరగతిలో ఉత్తీర్ణులైరి. తరువాత టి.ఐ.కాలెజ్‌లో విద్యనభ్యసించిరి. ఆ తరువాత హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఆదేశముతో ప్రభుత్వ కళాశాల లాహోర్ నుండి అంగ్లములో ఎమ్.ఏ. చేసిరి. 10 సెప్టెంబర్ 1956 తేదీన జీవిత సమర్పితునిగా టి.ఐ.కళాశాల రబ్వాలో చేరిరి. అక్కడ 17 సం॥లు ఆంగ్ల విభాగములో బోధించిరి. చాలా కష్టపడి ఉపన్యాసము సిద్ధము చేసేవారు. నేను వారితో విద్యాభ్యాసం పొందాను. చాలా కష్టపడి బోధించేవారని అనేక మంది శిష్యులు నాకు వ్రాశారు. వారికి తమ అంశములో సంపూర్ణ పట్టు వుండెను. అందుకే విద్యార్థులు వారిని అమితంగా ఇష్టపడేవారు. ఇంగ్లిష్ ఫెనెటిక్ కోర్స్ కొరకు బ్రిటిష్ కౌన్సిల్ స్కాలర్‌షిప్‌పై ఒక సంవత్సరము కొరకు ఇంగ్లాండ్ వచ్చి, ఇక్కడ లీడర్స్ యూనివర్సిటిలో

విద్యనభ్యసించిరి. వారు చేసిన కొన్ని జమాఅత్ సేవలను నేనిప్పుడు తెలుపుతాను. గౌ॥ మిర్జా ఖుర్షీద్ గారు 1974 సం॥లో క్లిష్ట పరిస్థితులలో హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మాహుల్లాహ్‌కు సహకరించిరి. అనగా వారి సేవ కొరకు రెండు మూడు నెలలు ఖిలాఫత్ కోటలోనే నివాసముండిరి. హ|జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఆమోదముతో రబ్వాలో అనాథ, నిరా|శ్రయ బాలల పరిరక్షణ, విద్య,శిక్షణ కొరకు 1962 సం॥ మధ్యలో ఒక వసతి గృహము "అన్నుస్రత్" ఏర్పాటు చేయబడెను. అనంతరం హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మాహుల్లాహ్ దాని పేరు "మద్దె ఇమ్దాద్ తులబ" అని పెట్టిరి. 1978 సం॥ నుండి 1983 సం॥ వరకు ఈ శాఖకు వారు పర్యవేక్షకులుగా సేవలందించిరి.

30 ఏప్రిల్ 1973 తేదీన వారు నాజిర్ ఖిద్మతె దర్వేషాన్‌గా నియమితులైరి. 1 మే 1976 నుండి 1988 వరకు వారు ఎడీష్నల్ నాజిర్ ఆలాగా సేవలందించిరి. వివిధ కమిటీలలో సభ్యులుగా కూడ వారు సేవలు చేసిరి. అక్టోబర్ 1988 నుండి సెప్టెంబర్ 1991 వరకు నాజిర్ ఉమూరె ఆమ్మ గా సేవలందించిరి. ఆగస్టు 1992 నుండి మే 2003 వరకు నాజిర్ ఉమూరె ఖార్జగా సేవలందించిరి. నేను ఖలీఫా అయిన తరువాత నేను వారిని నాజిర్ ఆలా, అమీర్ మఖామి రబ్వాగా నియమించితిని. ఎంతో మంచిగా వారీ సేవ చేసిరి. మజ్లిస్ ఇఫ్తాలో కూడ సభ్యులుగా యుండిరి. 12,13 సం॥లు ఖజా బోర్డులో కూడ సభ్యులుగా వుండిరి. 1973లో హజ్ చేసే అను|గ్రహము కూడ అల్లాహ్ తఆలా వారికి నొసంగెను.

26 డిసెంబర్ 1955 తేదీన హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు వారి నికాహ్ చదివించిరి. హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు ఖుత్బాలో ఇట్లనిరి. మా కుటుంబము నుండి ఈ అబ్బాయి కూడ జీవితమును సమర్పించెను. ఈ బాలునికి ఉన్నత చదువు చదివించే అను|గ్రహము మిర్జా అజీజ్ అహ్మద్ గారికి కలిగెను. వారి ఈ బాలుడు ఎమ్.ఏ.లో ఆంగ్లము చదువుచున్నాడు. ఆంగ్లములో ఎమ్.ఏ. పరీక్షలు వ్రాయుచున్నాడు. ఆంగ్లములో మంచి ప్రతిభావంతుడని అంటారు. తరువాత కాలెజ్‌లో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించవలెనని నా ఆలోచన. అనువాదమునకు కూడ వారు ఉపయోగపడవచ్చును.

అల్లాహ్ తఆలా వారికి ఆరుగురు కుమారులు ప్రసాదించెను. వారి నలుగురు కుమారులు జీవిత సమర్పితులు. ఇద్దరు వైద్యులు. ఒకరు విద్యా విభాగములో నాయిబ్ నాజిర్‌గా వున్నారు. వారు పి.హెచ్.డి. చేశారు. మరొకరు ముషీరె ఖానూనీ కార్యాలయములో అసిస్టెంట్‌గా వున్నారు. వారు లా చదివిరి. ఉపశాఖలలో విభిన్న హోదాలలో సేవలందించు అను|గ్రహము వీరు పొందిరి. 2000 సం॥ నుండి 2003 వరకు సదర్ అన్సారుల్లాహ్ పాకిస్తాన్‌గా సేవ చేసిరి. వారి కుమారుడు డా॥ మిర్జా సుల్తాన్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సానితో వారికి ఎంతో ప్రేమ వుండెను. కొన్ని సం॥ల క్రితం వారు ఒకాడా వెళ్ళియుండిరి. ఒక కుమారులు వారిని తీసుకొనుటకు వచ్చిరి. డా॥ నూరీ గారు కూడ వెంట వుండిరి. దారిలోనే భేటి అయిరి. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారిట్లనిరి. నేను రబ్వా చేరాలని దారి పొడుగున ప్రార్థన చేసితిని. హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు పాదములలో ప్రాణము పోవలెను. అనగా అక్కడ వారు సమాధి చేయబడిరి, దానిని వారే స్థాపించిరి. హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హుతో గల ప్రేమను ఈ సంఘటన తెలుపును.

వారి కుమారుడిట్లు వ్రాసిరి. వీరు అనారోగ్యానికి గురైనప్పుడు ఒక రోజు రాత్రి ఎంతో ఆందోళన చెందుచు లేచి కూర్చొని ఇట్లనిరి. ఇప్పుడే నేను ఒక సుదీర్ఘ స్వప్నము చూచితిని. కొందరు హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హును నిందించుచుండిరి. ప్రజలు అందుకు సమాధానమివ్వడం లేదు. ప్రజలు సమాధానమెందుకు ఇవ్వడం లేదని వారు ఆందోళన చెందుచుండిరి. ఈ ఆందోళన వల్లనే వారికి నిద్ర కూడ పట్ట లేదు. వ్యతిరేకులు హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హుతో ఎక్కువ ద్వేషము కలిగియుంటారు. వాస్తవానికి హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కంటే ఎక్కువ వారిని ద్వేషిస్తారు.

వారి కుమారుడిట్లు వ్రాసిరి. 1984 కఠినమైన కాలములో వీరు హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహి|రాబె రహిమహుల్లాహు టీమ్‌లో చేర్చుకోబడిరి. హ|జ్రత్ ఖలీఫతుల్ మసీహి|రాబె రహిమహుల్లాహ్ ప్రస్థానము (వలస) చేసేటప్పుడు రబ్వా నుండి కరాచి వరకు వెళ్ళిన బృందములో వీరు కూడ వుండిరి. అనారోగ్యముతో యున్నను 2010 సం॥లో 28 మే సంఘటన లాహోర్‌లో సంభవించినప్పుడు వారు ఆ కిష్ట పరిస్థితులలో ఎంతో సాహసంతో సమస్యలన్నిటిని పరిష్కరించిరి. తీవ్రమైన వేడి వున్నను వచ్చే ప్రతి జనాజా అంత్యక్రియ స్వయముగా చదివించి,

సమాధి చేయుటకు వెళ్ళేవారు. స్థాయి అంతస్థులను వారు మంచిగా గుర్తించేవారు.

వారి కుమారులు మిర్జా అదీల్ అహ్మద్ ఇట్లు వ్రాసిరి. స్థానిక రబ్వా నివేదిక మేము పంపినప్పుడు ఒక్కో సారి అజాగ్రత్త వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరుతో కేవలం (స్వాద్) అని వ్రాసి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరుతో అలైహిస్సలాం పూర్తిగా వ్రాసేవారము. అప్పుడు వారిట్లు సూచించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరుతో కూడ మొత్తం సల్లల్లాహు అలైహి వసల్లం వ్రాయవలెను. నమాజుల పట్ల చాలా శ్రద్ధ చూపేవారు. చాలా తప్పనిసరి స్థితిలోనే నమాజులను కలిపి చేదివేవారు. తుది అనారోగ్యములో వారు ఆసుపత్రిలో వున్నప్పుడు కూడ కొన్ని నమాజులు తప్ప మిగతా వాటన్నిటిని విడి విడిగా చేదివిరి.

వీరు నాజిరె ఆలాగా వుండిరి. ఇది చాలా పెద్ద బాధ్యత. జమాఅత్ పై గల వాజ్యముల గురించి చాలా కలత చెందేవారు. ఫలానా ఫలానా వాజ్యము తదుపరి తేదీ ఏమిటి ? ఏమి జరిగినదని ఆసుపత్రిలో కూడ పదే పదే అడిగి తెలుసుకునేవారు. నాజిర్ ఆలా, అమీర్ మఖామి స్థాయిలో ప్రజలు తమ ఆనందము, వివాహ వేడుకలకు వారిని ఆహ్వానించినప్పుడు వర్తమాన ఖలీఫా ప్రతినిధిగా ఇప్పుడిది నా బాధ్యత అని తప్పక వెళ్లేవారు. ఇదే విధముగా దుఃఖకర సందర్భములలో కూడ తప్పక వెళ్ళేవారు. అవసరమున్న వారిని, రోగులను పరామర్శించేవారు, అనారోగ్యముతో బాధ పడుచున్నను నిర్ణీత సమయములో కార్యాలయానికి చేరి పూర్తి సమయం పని చేయుట వారి ప్రత్యేక లక్షణము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు అంత్యక్రియ ప్రార్థన చదివించే, స్నానము చేయించే సత్కారము కూడ వారు పొందిరి. గత సం॥ వారి సతీమణి కూడ మృతి చెందిరి. అనంతరం కూడ వీరు చాలా అనారోగ్యానికి గురైరి. గుండె నొప్పి అంతకు ముందు నుండే వుండెను. జల్సకు రాగలరని నేను చెప్పగా వారు ప్రయాణం చేయలేమోనని వారు భావించిరి. కాని ఏదో రకంగా వచ్చిరి. ఇక్కడికి వచ్చిన తరువాత వారి ఆరోగ్యము కుదుటపడెను, మంచి ఆనందముతో వుండిరి. రోజు రాత్రి నాతో భేటి అగుటకు వచ్చేవారు కూడ.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కనిష్ట పుత్రిక అయిన హజ్రత్ నవాబ్ అమతుల్ హఫీజ్ గారి కుమార్తె గౌ॥ ఫౌజియా షమీమ్ సదర్ లజ్న లాహోర్ ఇట్లు వ్రాసిరి. నాజిరె ఆలా అయిన తరువాత వారి విశిష్టతలు స్పష్టముగా బహిర్గతమైనవి. చాలా వినయముగల ధార్మిక సేవకులు. పని పడ్డప్పుడు నేను చాలా సార్లు వారికి ఫోన్ చేశాను. ఏదేని మీటింగ్‌లో యున్నచో తరువాత తిరిగి ఫోన్ చేసేవారు. తక్షణ అవసరము ఏర్పడి అకస్మాత్తుగా నా వద్దకు మర్యమ్ షాది ఫండ్ దరఖాస్తు వచ్చినప్పుడు నా దగ్గర డబ్బులు లేనిచో ఈ విధముగా అనివార్య పరిస్థితి ఏర్పడినదని చెప్పినచో సరే అమీర్ గారితో తీసుకోండి లేదా తమ దగ్గర నుండి ఏర్పాటు చేసుకోండి నేను నగదు పంపిస్తానని చెప్పేవారు. ఇలా చాలా సార్లు జరిగినది. ఎంతో సానుభూతి పరులు. నేను వారి లాంటి సానుభూతిపరులను ఎవరిని చూడలేదు. నేనెప్పుడు వారితో సలహా కోరినా చాలా మంచి సలహా ఇచ్చారు. దుఆలు చాలా ఎక్కువ చేసేవారు. ఇంతటి మహా వ్యక్తి ఇక మరెక్కడ లభించును.

చౌధ్రి హమీదుల్లాహ్ వకీలె ఆలా తహ్రీకె జదీద్ వారి గురించి ఇట్లు వ్రాసిరి. 1954 సం॥లో తాలీముల్ ఇస్లాం కళాశాల లాహోర్ నుండి రబ్వా మారినప్పుడు ఆంగ్లము బోధించే అహ్మదియేతర బోధకుడు లాహోర్‌లోనే యుండెను, వారు రబ్వా రాలేదు. అప్పుడు 1956 సం॥లో గౌ॥ మియాం ఖుర్షీద్ అహ్మద్ గారే ఆంగ్ల విభాగమును క్రొత్తగా చక్కదిద్దిరి. వారు ఆంగ్లములో మంచి నిపుణులు. వారి హయాంలో ఆంగ్ల ప్రమాణము చాలా మెరుగుపడినట్లు మాకు గుర్తున్నది.

నజారత్ ఉల్యాలో సేవలందించుచ్నున మురబ్బి ఖ్వాజా ముజఫర్ గారిట్లు వ్రాసిరి. చాలా సుదీర్ఘ కాలము కొనసాగిన వ్యాధిని వారెంతో ఓర్పు, సహనముతో ఎదుర్కొనిరి. వారెంతో సహాయకారి, తండ్రిని మించి మేలు కోరేవారు, ప్రజా సేవలో అతి ఉన్నత స్థాయికి చేరియుండిరి. నేను చాలా సార్లు అనుభవించిన ప్రకారము అవసరమున్న స్త్రీ పురుషులు ఎవరైనా వచ్చి వారితో కలిసినప్పుడు వారు కిరాణ సామాగ్రి, మంచము, టి.వి. పరుపు లేదా ఆర్థిక సహాయము ఆమోదించేవారు. కాని కొన్ని సార్లు అవసరమున్న వ్యక్తి వెళ్ళిపోయిన తరువాత వారింటికి వెళ్ళి సమాచారము సేకరించి నాకు తెలుపమని కూడ అనేవారు. మురబ్బి గారిట్లు తెలిపిరి. మరుసటి రోజు నేను నివేదిక ఇవ్వగా ఎక్కువ అవసరమున్నట్లు కనిపించెను, అవసరము మేరకు సహాయము చేయబడలేదని నా మనసు నాకు తెలుపుచుండెనని అనేవారు. ఎంతో ఉపకారి, సహనశీలురు, చిరునవ్వు గల ముఖము, చూచిచూడనట్లు క్షమించేవారు, ఫిర్యాదుదారుని లేదా ఒకరి కోరికను పూర్తి చేయలేనప్పుడు ఎంతో ఆప్యాయతతో నచ్చచెప్పేవారు. చాలా సమయము

వరకు ఓర్పుతో ఇతరుల మాటుల వినేవారు. ఇటువంటి సహనము జమాఅత్‌లోని ప్రతి హెూదాదారునికి యుండవలెను. సహనముతో ప్రజల మాటలు విన్నచో అక్కడే అనేక సమస్యలు లేదా ఫిర్యాదులు సమసిపోవును.

ఇంకా వారి జ్ఞాపక శక్తి కూడ ఎంతో ప్రశంసించదగ్గది. విశ్లేషనాత్మకంగా ఆలోచించేవారు. వందలాది లేఖలు, నివేదికలు ప్రతి రోజు చదివేవారు. ఒక సమస్య కొన్ని నెలల క్రితం జరిగి అది ఫైల్‌లో పెట్టిబడినప్పుడు కొన్ని నెలల తరువాత దరఖాస్తుదారుడు దుఆ లేదా మరిన్ని చర్యల కొరకు అడిగినప్పుడు సేవకులు కంప్యూటర్‌లో అన్వేషించేవారు. కాని ఏమి జరిగినదో లేదా ఏమి చెప్పబడెనో, ఎన్ని కాగితములు యుండెనో, ఎక్కడుండవచ్చునో వారికి గుర్తుండేది. ఇలా చాలా సార్లు జరిగినది. తమ కార్యాలయములో ఫైళ్లు ఎక్కడ ఎట్లున్నవో వారికి గుర్తుండేది.

అమీర్ జిల్లా ఖోషాబ్ మునవ్వర్ మజూక గారిట్లు వ్రాసిరి. వారి గొప్ప వ్యక్తిత్వము గురించి నా మెదడులో చెరగని ముద్రగా మారిన ఒక చిన్న సంఘటన తెలుపుతాను. సుమారు 2015 సం॥ ఆరంభములో నేను నా కార్యాలయములో కూర్చొని యుంటిని. జిల్లా ఖోషాబ్‌కు చెందిన ఇద్దరు బీద స్త్రీలు నా వద్దకు వచ్చి ఆర్థిక సహాయము గురించి గల మా దరఖాస్తు మీద అమీర్ జిల్లా సిఫారసు, సంతకము తీసుకొని రాగలరని మమ్ములను నాజిర్ ఆలా గారు మీ వద్దకు పంపినారని అనిరి. నేను ఆ స్త్రీలతో వారి విషయము విని, అన్ని విషయములు తెలుసుకున్నప్పుడు కేంద్రమునకు పంపే బదులు మేమే జిల్లా స్థాయిలో వారికి సహాయము చేయాలని నేను నిర్ణయించుకొంటిని. కనుక నేను వారిద్దరిని మా జిల్లా సెక్రెటరి ఉమూరె ఆమ్మ గారి వద్దకు పంపగా వారికి తగిన సహాయము చేయబడెను. కాని మరుసటి రోజు నేను నా కార్యాలయములో కూర్చొని యుండగా మియాc గారు నాకు నేరుగా ఫోన్ చేసి ఇట్లనిరి. ఇద్దరు బీద స్త్రీలను మీ సిఫారసు, సంతకము తీసుకొని రావలెనని నేను నిన్న మీ దగ్గరికి పంపితిని. కాని సహాయము తీసుకొనుటకు వారు నేడు తిరిగి నా వద్దకు రాలేదు. మీరు వారిని ఒట్టి చేతులతో పంపించారోమోనని నాకు ఆందోళన గదు. వెంటనే సిఫారసు చేసి నా వద్దకు పంపండి తద్వారా సరైన సమయములో వారికి సహాయము అందించవచ్చును. మేము జిల్లా స్థాయిలోనే వారికి సహాయము చేసినందున వారు మీ దగ్గరికి రాలేదని నేను వారికి తెలిపితిని. అమీర్ గారిట్లు తెలిపిరి. బీదలకు, ప్రజలకు వారెంతగా సేవలందించేవారో, చిన్న చిన్న విషయములలో ఎలా జాగ్రత్త పడేవారో ఈ చిన్న సంఘటనతో నాకు అవగతమైనది. వారి గొప్ప వ్యక్తిత్వమును తెలుపు ఇదొక చిన్న సంఘటన. ఎలా పని చేయాలోననే ఈ భావన ప్రతి హెూదాదారునిలో ఏర్పడవలెను. పని కొరకు పంపించడం మాత్రమే సరిపోదు. దరఖాస్తు వచ్చినప్పుడు దరఖాస్తుదారుడు ఫోలోఅప్ చేయుటకు ప్రయత్నించును. కాని హెూదాదారులు కూడ ఆ పని పూర్తి అయ్యేంత వరకు లేదా సమస్యలు పరిష్కరించబడేంత వరకు గుర్తుంచుకొని సమస్యను పరిష్కరించవలెను, నేనింతకుముందు తెలిపినట్లు ఈ అలవాటు మన హెూదాదారులలో ఏర్పడినచో అనేక సమస్యలు సమసిపోవును.

అల్లాహ్ తఆలా వారి సంతానము వారి సద్గుణములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.........................................................................

.........................................................................

.........................................................................